హైదరాబాద్ అతలాకుతలం

నీట మునిగిన కాలనీలు, అపార్టుమెంట్లు, అండర్ పాస్‌లు

మైసమ్మగూడలో అపార్టుమెంట్ల మొదటి అంతస్తుల్లోకి మురుగు నీరు

నాలాలో కొట్టుకుపోయిన బాలుడు

జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షం బీభత్సం సృష్టించింది. నగరంలో పలుచోట్ల సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. అనేక ప్రాంతాల్లో కాలనీలకు కాలనీలు మురుగు నీటితో నిండాయి. బాచుపల్లిలో నాలుగేండ్ల బాలుడు మూత లేని మ్యాన్‌హోల్‌లో పడి నాలాలో కొట్టుకుపోయి మృతిచెందాడు. పలు బస్తీల్లో రోడ్లు కొట్టుకుపోయాయి. లింగంపల్లి అండర్ పాస్ వద్ద భారీగా వర్షం నీళ్లు చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పలేదు. నాలాలు పొంగి ప్రవహించాయి. రోడ్లు చెరువులను తలపించాయి. ఒకే రోజు 18 సెంటీమీటర్ల వర్షం కురవడంతో పటేల్ చెరువు తెగిపోయింది.

మేడ్చల్ జిల్లాలో పలు కాలనీలు, అపార్టుమెంట్లు నీట మునిగాయి. గణేష్‌నగర్, చింతల్, అయోధ్యనగర్, మైసమ్మగూడలో దాదాపు 25 అపార్టుమెంట్లలోని మొదటి అంతస్తులు నీటమునిగాయి. ఆ ప్రాంతంలో కాలేజీలు, హాస్టళ్లుండటంతో అప్రమత్తమైన జీహెచ్‌ఎంసీ సిబ్బంది, డీఆర్‌ఎఫ్ బృందాలు మోటార్ల సహాయంతో నీటిని తోడేశారు. విద్యార్థులను ప్రొక్లెయిన్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొని.. సమస్యలు లేకుండా ప్రయత్నించారు.

లాల్ బంగ్లాలో వరద

బేగంపేట్‌లోని లాల్‌బంగ్లా భవనం వరద నీటిలో మునిగిపోయింది. సెల్లార్ పూర్తిగా నీట మునగడంతో దాదాపు 20కి పైగా షాప్‌లు నీటిలోనే ఉండిపోయాయి. పలు ప్రాంతాల్లో దుకాణాల్లోకి నీరు చేరడంతో వస్తువులు, డాక్యుమెంట్లు, ఫర్నీచర్ పూర్తిగా తడిచాయి. వర్షం.. నీటి వల్ల ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయింది.

వర్క్ ఫ్రమ్ హోమ్ బెటర్..

వర్షాల కారణంగా ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం, సాయంత్రం వేళల్లో సమస్య మరింత తీవ్రంగా ఉండటంతో అప్రమత్తమైన పోలీస్ అధికారులు ఐటీ యాజమాన్యాలకు కీలక సూచన చేశారు. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం కల్పించాలని సూచించారు.

మెట్రో స్టేషన్ నుంచి కిలోమీటర్ల మేర వాహనాలు

మెట్రో స్టేషన్ ఉన్న ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. ఆయా ప్రాంతాల్లో మెట్రోస్టేషన్ల వద్ద మోకాలి లోతు నీరు ఉండటంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. మూసాపేట్ మెట్రో స్టేషన్ కింద వరద నీరు నిలువడంతో ఎర్రగడ్డ నుంచి కూకట్‌పల్లి వై జంక్షన్ వైపు వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మూసాపేట్ మెట్రో స్టేషన్ నుంచి కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.

మేయర్ తీరుపై ఆగ్రహం

భారీ వర్షాల నేపథ్యంలో నగరవాసులను అలర్ట్ చేయడంలో జీహెచ్‌ఎంసీ పూర్తిగా విఫలమైందని మేయర్ తీరుపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. వర్షం కారణంగా అనేక కాలనీలు నీటమునిగినా మేయర్ అక్కడి వరకు వెళ్లకుండానే ఫొటో ఎగ్జిబిషన్‌కు వచ్చినట్టు వచ్చి వెళ్లారని విమర్శిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండటంతో అధికారులు హై అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ జీహెచ్‌ఎంసీ డిజాస్టర్ అధికారులు హెచ్చరిక జారీ చేశారు. వందలాది కాలనీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలి కమిషనర్ రోనాల్డ్ రోస్

భారీ వర్షాల నేపథ్యంలో చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. మియాపూర్ సర్కిల్‌లో తెగిపోయిన పటేల్ చెరువును మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న చెరువుల వద్ద వరద పరిస్థితిని గమనించి అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడూ లోతట్టు ప్రాంతాలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

హైదరాబాద్‌తోపాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో కుండపోతగా వర్షాలు కురుస్తుండటంతో జంట జలాశయాలకు వరద పోటెత్తింది. ఇప్పటికే నిండు కుండల్లా ఉన్న హిమాయత్‌సాగర్ నాలుగు గేట్లు, ఉస్మాన్‌సాగర్ రెండు గేట్లను అధికారులు ఎత్తి దిగువకు నీరు విడుదల చేశారు. దీంతో మూసీ నదిలో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి సమీపంలో కాలనీవాసులను ఇండ్లు ఖాళీ చేయాలని ఆదేశించారు. మూసారం బ్రిడ్జి వద్ద వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నాలాలో పడి బాలుడు మృతి

హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ పరిధిలో మంగళవారం ఉదయం నాలాలో పడి బాలుడు మృతిచెందాడు. వర్షాలతో నాలాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్‌ఆర్‌ఐ కాలనీకి చెందిన బాలుడు మిథున్‌రెడ్డి(4) బయటకు వెళ్లగా.. మూతలేని మ్యాన్‌హోల్‌లో పడిపోయాడు. తల్లిదండ్రులు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గంటల తరబడి పోలీసులు బాలుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజ్‌ల ఆధారంగా బాలుడు నాలాలో పడి కొట్టుకుపోయినట్టు గుర్తించారు. నాలాలో గాలింపు చేపట్టగా నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప 45వ బ్లాక్ వద్ద మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిధుల సమీకరణలో ముత్తూట్ ఫిన్‌కార్ప్

హైదరాబాద్ : ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు (ఎన్‌సిడి) చేయడం జారీ ద్వారా రూ.400 కోట్ల వరకు సమీకరించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. రూ.100 కోట్ల తొలి విడత జారీ చేసి.. మరో రూ.300 కోట్ల గ్రీన్ షూ అప్షన్‌తో కలిపి మొత్తంగా రూ.400 కోట్లు నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

IN THE COURT OF HON'BLE MACT-CUM-I ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT :: L.B.NAGAR
O.P.NO. 614 OF 2022

Between:
Lavuda Boda ...Petitioner
AND
Reckon RMC, rep by Srinivasulu Theratipally and others.
...Respondents.

NOTICE

To
(R3) Yadagiri P., S/o.P. Ellaiah, Age: Major, Occ: Driver of vehicle, R/o. 12-2-183, GSI Gate, Ayyappa Colony, LB Nagar, RR District

Please Take Notice that the above named petitioner has filed the case against you for grant of compensation on account of injuries received in a motor vehicle accident.

That the above case is posted on 06-10-2023 at about 10.30 A.M for your appearance, if you failed to attend before the Hon'ble Court in the above said date and time, the case will be decide in your absence as per Law

//BY ORDER OF THE COURT//

B.SOMAIAH
Advocate
Office at: 4-9-530,
Rajarajeswarinagar, Hayathnagar,
Ranga Reddy District

ఉద్యమం ఉధృతం : సిపిఎం

గుడిసెవాసులతో మాట్లాడుతున్న ఎస్ వీరయ్య

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకునే హక్కు కేవలం పేదలకే ఉందని, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకునే కబ్జాదారులకు వత్తాసు పలికే అధికారులకు పేదల గుడిసెలను తొలగించే హక్కు లేదని, మరోమారు తొలగించే ప్రయత్నం చేస్తే ఉద్యమం ఉధృతం చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య హెచ్చరించారు. వరంగల్ నగరంలోని ఎంహెచ్‌నగర్ 2లో పేదలు వేసుకున్న గుడిసెలను పోలీసులు దౌర్జన్యంగా నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఆ గుడిసెలను మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీశ్‌తో కలిసి వీరయ్య పరిశీలించారు. గుడిసెవాసులతో మాట్లాడి వారిలో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించకపోవడం వల్లే నిలువ నీడ లేని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వమే ఇంటి స్థలాలు, ఇళ్లను నిర్మించి పేదలకు ఇస్తే గుడిసెలు వేసుకునే అవసరమెందుకు వస్తుందని ప్రశ్నించారు. హైకోర్టు జీవించే హక్కు ఇచ్చిందని, ఈ తీర్పు ఇచ్చి రెండు, మూడు నెలలు కాకముందే పోలీసులు, రెవెన్యూ అధికారులు గుడిసెలు వేసుకున్న నిరుపేదలపై దాడులు చేస్తూ ఈ తీర్పును నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. వరంగల్ జిల్లాలోని జక్కలొద్దిలో ప్రారంభమైన ఈ పోరాటం జిల్లాలో ఏడు ప్రాంతాల్లో విస్తరించి, రాష్ట్రంలో 65 భూ పోరాట కేంద్రాలు ఏర్పడ్డాయని, సుమారు లక్ష మంది పేదలు గుడిసెలు వేసుకొని ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సర్వేలో 30 లక్షల మందికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేవని, దీన్ని ఆధారం చేసుకునే రాష్ట్ర ప్రభుత్వం 5.60 లక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించిందన్నారు. కానీ ఎనిమిదేళ్లయినా నేటికీ పావువంతు మందికైనా ఇళ్లు రాలేదని ఆరోపించారు. 158, 159 జిఒలిచ్చి.. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మరిచిపోవాలని చెబుతున్నారన్నారు. గృహలక్ష్మి పథకంలో మహిళ పేరిట సొంత భూమి రిజిస్ట్రేషన్ ఉంటేనే రూ.మూడు లక్షలు ఇస్తామంటున్నారని, ఎక్కడైనా మహిళల పేరిట భూములు రిజిస్ట్రేషన్ ఉన్నాయా అని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికే రూ.ఏడు లక్షలు అవసరమవుతుందని ప్రభుత్వమే చెబుతుందని, గృహలక్ష్మి పథకం కింద ఇచ్చే రూ.మూడు లక్షలతో ఇల్లు నిర్మించడం సాధ్యమేనా అని ప్రశ్నించారు.

పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల కంపెనీకి జాతీయ అవార్డు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ అండ్ మేనేజ్‌మెంట్ 48వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఎమర్జింగ్ ఎఫ్‌పీఓగా నల్లగొండ జిల్లా పెద్దవూర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్‌కు అవార్డు దక్కింది. ఈ అవార్డును ఐసిఎఆర్ డైరెక్టర్ చేతుల మీదుగా పెద్దవూర ఎఫ్‌పిఒ డైరెక్టర్ సోమా పవనకుమార్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ సోమ కృష్ణమూర్తి, సిఇఒ జానారెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్ మట్టపల్లి అంజిరెడ్డి, రాసమల్లు అనంతమ్మ, గోర్లవంశీ కృష్ణ, ఆవుల శ్రీనివాస్‌రెడ్డి, తరిభిక్షం, చందునాయక్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

INNOCORP LIMITED
CIN: L99999TG1994PLC018364
Registered office: 8-2-269/C/100, Sagar Society, Behind SBI Kohinoor Branch, Road No-2, Banjara Hills, Hyderabad, TG 500034 IN

29వ ఏజిఎం, ఇ-ఓటింగ్ మరియు పుస్త ముగింపు ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ యొక్క సభ్యుల 29వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు: 8-2-269/సి/100, సాగర్ సొసైటీ, ఎస్‌బిఐ కొహినూర్ బ్రాంచ్ వెనుక, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద **గురువారం, 28 సెప్టెంబర్, 2023న** ఉ.11.30గం.లకు నిర్వహించబడును. సదరు ఏజిఎం నోటీసు, ఇ-ఓటింగ్ సూచనలు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఫార్మింగ్ పార్ట్‌ను కంపెనీ యొక్క సభ్యులకు వారి డిపాజిటరీతో నమోదుచేసిన ఇమెయిల్ ఐడిలగల ఎలక్ట్రానిక్లీ మరియు అందరు ఇతర సభ్యులకు భౌతిక విధానంలో వారి నమోదిత చిరునామాలకు పంపబడినది. వార్షిక రిపోర్టు యొక్క డిస్పాచ్/ ఇ-మెయిల్ ట్రాన్స్‌మిషన్ **5 సెప్టెంబర్, 2023న** పూర్తి అయింది. సదరు పత్రాల యొక్క కాపీలు వెబ్‌సైట్ పై మరియు కార్యాలయపు పనివేళల్లో కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీస్ వద్ద తనిఖీ కొరకు అందుబాటులో ఉంటాయి.

ఇందుమూలంగా కూడా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ మరియు వాటా బదిలీ పుస్తకాలు **శుక్రవారం, 22 సెప్టెంబర్, 2023 నుండి గురువారం, 28 సెప్టెంబర్, 2023 వరకు** (రెండు రోజులతోసహా) మూసియుండును.

సవరించినట్లుగా కంపెనీస్ (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్స్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44ను అనుసరించి, ఏజిఎం వద్ద నిర్వహించబడు వ్యాపారం యొక్క అన్ని అంశాలకు సంబంధించి ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. సభ్యులు ఎలక్ట్రానిక్ విధానంచే ఓటింగ్ ద్వారా సదరు వ్యాపారం లావాదేవీలు జరుపవచ్చును. ఇ-ఓటింగ్ సదుపాయాన్ని కల్పించుటకు అథారైజ్డ్ ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్‌ఎల్)ను కంపెనీ నియమించింది. రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం **సోమవారం, 25 సెప్టెంబర్, 2023న ఉ.9.00గం.లకు ప్రారంభమగును మరియు బుధవారం, 27 సెప్టెంబర్, 2023 సా.5.00గం.లకు** (రెండు రోజులతోసహా) ముగియును మరియు ఆ తరువాత అందుబాటులో ఉండదు. సదరు తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు ఆరువాత ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మోడ్యూల్స్ డిసబుల్ చేయబడును. ఈ కాలవ్యవధిలో, కటాఫ్ తేది అనగా **21 సెప్టెంబర్, 2023** నాటికి డిపాజిటరీచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్ లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ అదే విధంగా ఓటింగ్ సదుపాయం పొందుటకు అర్హులు. సమావేశంలో ఇ-ఓటింగ్ మరియు ఫిజికల్ ఓటింగ్ కొరకు సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు అనునవి కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలోని వారి షేర్‌హోల్డింగ్ నిష్పత్తిలో ఉంటాయి.

కంపెనీ యొక్క వాటాలను కలిగియున్న మరియు డిస్పాచ్ నోటీసు తరువాత దీని సభ్యులుగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి సమావేశం వద్ద రిమోట్ ఇ-ఓటింగ్ లేదా వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. అయితే, ఒకవేళ మీరు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్‌ఎల్‌తో ఇది వరకే నమోదుచేసుకున్నచో అపుడు మీ ఓటు హక్కును వినియోగించుటకు ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను వాపయోగించుకోవచ్చును. ఓటు హక్కును పొందు క్రమంలో యూజర్ ఐడి/ పాస్‌వర్డ్ జనరేషన్‌కు సంబంధించి అవసరమైన సహాయం కొరకు కంపెనీని కూడా మీరు సంప్రదించవచ్చును.

ఏజిఎం వద్ద ఫిజికల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. మీటింగ్ హాజరవుతున్న సభ్యులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును ఇదివరకు వినియోగించుకోని వారు సమావేశంలో వారి ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకున్న తరువాత కూడా సభ్యులు ఏజిఎంలో హాజరుకావచ్చును కాని సమావేశంలో మళ్లీ ఓటు హక్కును వినియోగించుటకు అనుమతి ఉండదు.

వార్షిక సర్వసభ్య సమావేశపు నోటీసు, ఆర్థిక సంవత్సరం 2022-23 కొరకు వార్షిక రిపోర్టు యొక్క ఇ-ఓటింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఫార్మింగ్ పార్ట్ కంపెనీ యొక్క వెబ్‌సైట్: http://www.innocorpltd.com పై అందుబాటులో ఉంటుంది.

ఎలక్ట్రానిక్ విధానంచే ఇ-ఓటింగ్ కొరకు ప్రాసెస్ మరియు విధానానికి సంబంధించి, కంపెనీ యొక్క 29వ వార్షిక రిపోర్టులోని ఇ-ఓటింగ్ సూచనలను సభ్యులు రిఫర్ చేసుకోవచ్చును. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ప్రశ్నలను కలిగియున్న ఎవరైనా సభ్యుడు శ్రీ. రాంప్రసాద్, మెసర్స్ ఎక్స్‌ఎల్ సాఫ్ట్‌టెక్ సిస్టమ్స్ లిమిటెడ్, ఫోన్:040-23545913, 23545914 మరియు యూనిట్: ఇన్నొకార్ప్ లిమిటెడ్, ఫోన్: 040 65990114 /27158152 , ఇమెయిల్ ఐడి: info@innocorpltd.com వారిని సంప్రదించవచ్చును.

By Order of the Board of Directors
For INNOCORP LIMITED
sd/-
Place: Hyderabad
Date : 05-09-2023
Mr. Prasad V S S Garapati
Chairman & Wholetime Director

అప్రమత్తంగా ఉండండి

- కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడతాయంటూ వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయనీ, వచ్చే మూడు రోజులపాటు అవి కొనసాగనున్న క్రమంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అన్ని శాఖలూ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన సిఎస్ పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటికే వివిధ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండి ఉన్నాయనీ, ఆయా చెరువులకు గండ్లు పడడం, తెగిపోకుండా ఉండేందుకు తగు రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉధృతంగా ప్రవహించే కాజ్-వేలు, కల్వర్టులు, వంతెనల వద్ద ముందు జాగ్రత్త చర్యగా తగు భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు. భారీ వర్షాలు, వరదలతో జరిగే నష్టాన్ని నివారించేందుకు సంబంధిత మండల స్థాయి రెవెన్యూ, పీఆర్ తదితర అధికారులతో రెగ్యులర్ టెలీ-కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్షించాలని కోరారు. ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాల కోసం స్థానిక అగ్నిమాపక, పోలీసు బృందాలను మోహరించాలని తెలిపారు.

గెలుపు గుర్రాలకే టికెట్

- కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ పరిశీలన
- మొదటి లిస్టులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుగురి పేర్లు
- క్షేత్రస్థాయిలో పని చేసుకోవాలని అధిష్టానం నుంచి ఆదేశాలు
- ప్రచారానికి సమాయత్తం అవుతున్న ఆశావహులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఇప్పటికే ఎలక్షన్ కమిటీ పరిశీలించింది. మొదటి జాబితాలో 40 మంది పేర్లను ఎఐసిసికి పంపింది. ఈ లిస్టులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి నలుగురికి చోటు దక్కినట్టు సమాచారం. వీరిని క్షేత్రస్థాయిలో పనిచేసుకోవాలని అధిష్టానం నుంచి సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో ఆశావహులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తమ పనిలో నిమగ్నమైయ్యారు.

గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట. తెలంగాణ ఉద్యమం, బిఆర్‌ఎస్ దూకుడుతో జిల్లాలో కాంగ్రెస్ చతికిల పడింది. ముఖ్యనేతలు గులాబీ గూటికి చేరడంతో ఆ పార్టీకి నాయకత్వం వహించే నాయకులు లేకుండాపోయారు. అయితే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను నమ్ముకున్న కార్యకర్తలు మాత్రం పార్టీ జెండా వీడలేదు. ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జిల్లాలో మళ్లీ కాంగ్రెస్ పుంజుకుంది. పార్టీ అగ్రనేత రాహుల్ చేపట్టిన జోడో యాత్రతో క్యాడర్‌లో జోష్ పెరిగింది. దీనికితోడు బిజెపి నేత, మాజీ మంత్రి చంద్రశేఖర్‌తోపాటు పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ గూటికి చేరడంతో పార్టీ పూర్వ వైభవం వైపు అడుగులు వేస్తోందన్న అభిప్రాయం ఆ పార్టీలో వ్యక్తమవుతోంది. అలాగే చేవెళ్ల ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్ సభ విజయవంతం కావడమూ పార్టీకి కలిసొచ్చే అంశం. ఇదే క్రమంలో ఆశావహులు సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. ఒక్కో నియోజకవర్గం నుంచి పదుల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. అయితే బలమైన లీడర్‌కు టికెట్ ఇచ్చి ఉమ్మడి జిల్లాలో అత్యధిక సీట్లు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అడుగులు వేస్తోంది.

ప్రజాధరణ కలిగిన నాయకులకు టికెట్

క్షేత్రస్థాయిలో పట్టున్న నాయకులనే బరిలో నిలిపేందుకు కాంగ్రెస్ అధిష్టానం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఒక్కో నియోజకవర్గంలో పదుల సంఖ్యలో సర్వేలు చేయించింది. అభ్యర్థిత్వానికి దరఖాస్తులు చేసుకున్న నాయకులపై ఇటీవల మరోసారి సర్వేలు చేయించింది. అయితే సర్వే రిపోర్టుతో పాటు అధికార బిఆర్‌ఎస్ అభ్యర్థిని ఢీకొట్టేందుకు అంగబలం, ధనబలం ఉన్న నాయకుడినే బరిలో నిలిపేందుకు అధిష్టానం మొగ్గు చూపుతోంది.

మొదటి లిస్టులో నలుగురి పేర్లు ఖరారు ?

రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా మొదటి లిస్టులో 40 మంది జాబితాను కాంగ్రెస్ రాష్ట్ర ఎలక్షన్ కమిటీ ఎఐసిసికి పంపింది. ఈ 40 మంది జాబితాలో ఎలాంటి మార్పులు ఉండే అవకాశం లేదని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. అయితే ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వికారాబాద్ నియోజవకర్గం నుంచి మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, పరిగి నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్లు అధిష్టానం ఆమోదం కోసం పంపింది. వీరిని క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ఎన్నికలకు సిద్ధం కావాలని గాంధీ భవన్ నుంచి సంకేతాలు పంపినట్టు సమాచారం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 657/2021

బాదురుగారి అబ్దుల్లా ..వాది
వర్సస్
ఆంథోని దివ్య రాజ్ .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా

ఆంథోని దివ్య రాజ్ తండ్రి లేట్ సెల్వరాజ్, హిందూ, వయస్సు 39 సంవత్సరాలు,ఉద్యోగి, R/O 403, Dబ్లాక్, కుబేర టవర్స్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా, తిరుమలగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ 500015.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 11-09-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 02-09-2023 ఇట్లు
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
శ్రీ బి.డి గిరి.
వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

పిహెచ్‌సిల వద్ద ఆశాల ధర్నా

- కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్

ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తమ సమస్యలు పరిష్కరించాలని, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని.. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. పిహెచ్‌సిల వద్ద ధర్నా చేసి డాక్టర్లకు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం పెద్ద ముద్దునూరు పిహెచ్‌సి దగ్గర తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్‌కి వినతిపత్రం ఇచ్చారు. తిమ్మాజిపేట, కొల్లాపూర్ మండల కేంద్రాలల్లోని ప్రభుత్వాస్పత్రి దగ్గర ధర్నా చేశారు. నారాయణపేట జిల్లా పరిధిలోని నారాయణపేట మండలం కోటకొండ పిహెచ్‌సి ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ ఆశాలకు మద్దతు తెలిపారు.

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా మధిర మండలం మటూరుపేట పిహెచ్‌సి డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని ఉల్వనూరు, జగన్నాధపురం పిహెచ్‌సిల ఎదుట ఆశా కార్యకర్తలు ధర్నా చేశారు. అనంతరం డాక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. చంద్రుగొండ, ములకలపల్లి, ఆళ్లపల్లిలో పిహెచ్‌సిల ఎదుట ధర్నా నిర్వహించి, డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ర్యాలీ నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు ఆందోళన చేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ రాజలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఆశాలకు రూ.18 వేలు కనీస వేనతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల మండలంలోని ఆలూర్ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ఎదుట ఆశావర్కర్లు ఆందోళన చేశారు. వీరికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మద్దతు తెలిపారు. కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చేపట్టిన ఆందోళనలో సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆశావర్కర్లకు మద్దతు తెలిపారు.

పేదలకు వరం జిఒ 58

- ఇంటి స్థలాలకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిరుపేదలకు వరం జివొ 58 అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 18వ వార్డు సుందరయ్యనగర్‌లో 95 మంది పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకూ అందించామన్నారు. గూడు లేని వారు ఎన్నోఏళ్ల నుంచి అభద్రతాభావంతో ఉన్నారని చెప్పారు. సుందరయ్యనగర్ ప్రజల 20 ఏళ్ల కల ఈ రోజు నెరవేరిందన్నారు. మారో విడతలో 45 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్ మాలోతు కమల చంద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

PRAJAY ENGINEERS SYNDICATE LIMITED
CIN:L45200TG1994PLC017384
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Coroporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566
Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

NOTICE OF THE 29th ANNUAL GENERAL MEETING, E-VOTING AND BOOK CLOSURE

1. Notice is hereby given that, The 29th Annual General Meeting (AGM) of the company will be convened on Wednesday, the 27th day of September, 2023, at 5:00 P.M. (IST), at the Registered office Address of the company through Video Conferencing ("VC") / Other Audio-Visual Means ("OAVM") facility in compliance with the applicable provisions of the Companies Act, 2013, and rules framed thereunder and the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, read with general circular numbers 14/20 ,17/20 and 20/20 dated April 8, 2020 , April 13, 2020 ; May 5, 2020 and December 28, 2022 and Circular No. 02/2021 dated January 13, 2021 and 2/2022; 5th May, 2022, issued by the Ministry of Corporate Affairs ("MCA") respectively issued by the Ministry of Corporate Affairs of ("MCA Circulars") and circular No. SEBI/HO/ CFD/ CMD1/ CIR/ P/ 2020/ 79 dated May 12, 2020 and SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11 dated January 15, 2021 issued by the Securities Exchange Board of India ("SEBI Circular") without physical presence of the members of the company at a common venue.
2. In terms of MCA Circulars and SEBI Circular, The Notice of the 29th Annual General Meeting and Annual Report for the FY 2022-23 has been sent by Electronic means (E-mail) to all those members whose E-mail Addresses are registered with the company/Registrar and Share Transfer Agent (RTA) or with their respective Depository Participants. The Requirement of sending physical copy of the Notice of the 29th Annual General Meeting and Annual Report for the year 2022-23 to the members have been dispensed with vide MCA Circulars and SEBI Circular.
3. The Notice of the 29th Annual General Meeting and Annual Report for the year 2023 will also be available on the website of the company i.e. www.prajayengineers.com and on the website of the stock exchanges at www.bseindia.com and www.nseindia.com and on the website of CDSL (agency for providing the Remote e-Voting facility and e-voting system during the AGM/EGM) i.e. www.evotingindia.com.
4. All the members please be informed that
   - The business as set out in the notice of 29th Annual General meeting will be transacted through voting by electronic means only.
   - The remote E-voting shall commence on Saturday, 23 September, 2023 at 09.00 hrs. (IST)
   - The remote E-voting shall end on Tuesday, 26 September, 2023 at 17.00hrs. (IST)
   - The cut-off date for determining the eligibility to vote through remote E-voting or through E-voting during the 29th AGM is Wednesday, 20 September, 2023.
   - The register of members and share transfer books of the company will remain closed from Thursday, 21 September, 2023 to Wednesday, 27 September, 2023 (both days inclusive) for the purpose of the 29th AGM of the company.
5. In case of any queries, you may refer the Frequently Asked Questions (FAQs) for Shareholders and e-voting user manual for Shareholders available at the help tab of https://www.evotingindia.com/ or call on or send a request to Mr. Rakesh Dalvi at helpdesk.evoting@cdslindia.com or call on 022-23058542/43
6. For any Assistance or any matter connected with the above, members may contact by writing an e-mail to investorrelations@prajayenginers.com

By order of the Board
for **PRAJAY ENGINEERS SYNDICATE LIMITED**
Sd/-
D. Vijaysen Reddy
Chairman & Managing Director
DIN: 00291185
Place: Hyderabad
Date: 05.09.2023

అదానీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి

- దేశంలో పెరుగుతున్న ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం
- ప్రభుత్వ పెద్దల మద్దతుతోనే అదానీ స్వైరవిహారం
- కేంద్ర ప్రభుత్వ పాలసీలతో పేదలపై భారం
- 'అదానీ కుంభకోణం - ప్రధాని మౌనం' వెబినార్‌లో ప్రొఫెసర్ అరుణ్ కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అదానీ అడ్డదారి వ్యాపారాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు రంగు బైటపడుతుందని జెఎన్‌టియు రిటైర్డ్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ అన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన అదానీ కుంభకోణాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ సరిపోదని ఆయన చెప్పారు. కేంద్రంలోని ప్రభుత్వ పెద్దల మద్దతుతోనే దేశం లోపల, వెలుపల అదానీ కంపెనీ అడ్డగోలుగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వరంగ ఆస్తులను కారుచౌకగా కొల్లగొడుతుందని పేర్కొన్నారు. 'అదానీ కుంభకోణం - ప్రధాని మౌనం' అంశంపై సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వెబినార్‌లో ప్రొఫెసర్ అరుణ్ కుమార్ మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ కంపెనీ వ్యాపారం బొగ్గు, విద్యుత్, గ్యాస్, రోడ్లు, విమానాశ్రయాలకు భారీగా విస్తరించిందనీ, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో అత్యధికం అదానీకే దక్కుతున్నాయని అరుణ్ కుమార్ తెలిపారు. హిడెన్ బర్గ్ నివేదిక బహిర్గతమైన తర్వాత అదానీ షేర్లు భారీగా పడిపోయిన సమయంలో కూడా ఆ కంపెనీ పబ్లిక్ ఆఫర్

ప్రకటిస్తే ఊహించని విధంగా స్పందన వచ్చిందన్నారు. దీని వెనుక ఏ చీకటి శక్తులున్నాయో నిగ్గు తేల్చడంలో నిఘా సంస్థలు సమర్థవంతంగా పనిచేయలేదని ఆరోపించారు. చిన్న కంపెనీలపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చి వాటిని అదానీ కంపెనీకి కారుచౌకగా విక్రయించేలా చీకటి వ్యాపారం జరుగుతోందని, దాని వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నదని బలమైన వాదనలు వినిపిస్తున్నాయని చెప్పారు. నల్లధనం విదేశాలకు తరలించి దాన్ని తిరిగి మనదేశానికి తీసుకొచ్చి విదేశీ పెట్టుబడిగా అదానీ కంపెనీలు చూపుతున్నాయని పేర్కొన్నారు. అదానీ షేర్ల విలువ కృత్రిమ పెరుగుదలలో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయనీ, దానికి బ్యాంకులను కూడా వాడుకుంటున్నారని వివరించారు. రాజకీయ నేతలు, పెట్టుబడిదారుల అపవిత్ర కూటమితో ఆశ్రిత పెట్టుబడి దారీ విధానం దేశంలో పేట్రేగిపోతోందనీ, పెట్టుబడిదారి వర్గాలకు అనుకూలంగా ప్రభుత్వ పాలసీలను రూపొందిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏ దేశానికి వెళ్లినా ఆదేశాల నుంచి ఆస్తులు కారుచౌకగా అదానీకి దక్కుతున్నాయనీ, ఆస్ట్రేలియా, ఇజ్రాయేలు, శ్రీలంక, ఇండోనేషియా దేశాల నుంచి అదానీకి దక్కిన కాంట్రాక్టుల్లో అదే నిజమైందని చెప్పారు. అదానీ పోర్టులో వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికితే దానిపై విచారణ సంస్థలు నిగ్గుతేల్చలేదన్నారు. కేంద్ర పెద్దలతో ఉన్న దగ్గర సంబంధాల వల్లే అదానీ అక్రమ వ్యాపారాల్లో స్వైరవిహారం చేస్తున్నారని విమర్శించారు. హిడెన్‌బర్గ్ నివేదిక బయటకు రావడంతో అదానీ షేర్లు రూ.2700 పడిపోతే.. ఆ సమయంలోనే ఆ కంపెనీ ఎఫ్‌బిఒ (పబ్లిక్ ఆఫర్) ఓపెన్ చేస్తే జిందాల్, ఎయిర్‌టెల్, ఇతర మార్కెట్ పెద్దలు ఆ షేర్లను రూ.3200 కొనుగోలు చేసి అదానీకి రూ.20 వేల కోట్లు కూడబెట్టారని తెలిపారు. అదానీ ఎఫ్‌బిఒ జయప్రదం అయిందని చెప్పుకునేందుకే ఇండియా కార్పొరేట్ కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. ఇదంతా జరిగిన తర్వాత కూడా అదానీకి మేలు చేసేలా ఎఫ్‌బిఒ రద్దు చేశారని గుర్తు చేశారు. అదానీ అక్రమ వ్యవహారాలు దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తంపై ప్రభావం చూపుతున్నా నిఘా, విచారణ సంస్థలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయో ఆలోచన చేయాలన్నారు. దేశానికి విదేశీ పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదు. కేంద్ర విధానాలు పేదలపై పెను భారం మోపుతున్నాయనీ, పెట్టుబడిదారుల ఆస్తులు పెరగడానికే అవి దోహదపడుతున్నాయని వివరించారు. దేశ ప్రజల సంపదనంతా కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం వేగంగా జరుగుతోందనీ, దీనివల్ల చిన్న మధ్యతరగతి సన్నకారు కంపెనీలు దివాలాతీసి పెద్ద కంపెనీలు బలపడుతున్నాయన్నారు. ఆన్‌లైన్ కొనుగోళ్ల వల్ల చిన్న వ్యాపారులు దెబ్బతింటున్నారని చెప్పారు. అసంఘటిత రంగాన్ని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదనీ, కేంద్రం చెప్పే ఆర్థిక లెక్కలన్నీ కల్పితాలేనని ప్రొ.అరుణ్ కుమార్ వెల్లడించారు. ఎస్‌వికె మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ వెబినార్‌ను సమన్వయం చేశారు.

బిసిలంతా బిఆర్‌ఎస్‌ను ఓడించాలి : టిడిపి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బడుగు బలహీన వర్గాలు బిఆర్‌ఎస్ పార్టీని ఓడించాలని టిడిపి పిలుపునిచ్చింది. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి పేదవారికి రెండు రూపాయలకు కిలో బియ్యం, పక్కా గహాలు కట్టించిన తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం హైదరాబాదులోని ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు అధ్యక్షుడుగా ముంజ వెంకట రాజ్యం గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మించిన రోజు తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. 42 ఏళ్ల క్రితమే టిడిపి పుట్టిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ తరగతులకే కాకుండా , వెలమ, రెడ్డి, వైశ్య, వారికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. అనాడు కాంగ్రెస్ పాలకులు ప్రధాన మంత్రి పర్యటనలో సిఎంను అవమానించిన ఘటనలు ఉన్నాయన్నారు. టిడిపి హయాంలో ప్రతి సంవత్సరం డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసేవారని గుర్తు చేశారు. టిడిపి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా ముంజ వెంకటరాజ్యం గౌడ్, ఉపాధ్యక్షులుగా పుల్లయ్య, అప్పారావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బాలరాజు, రాష్ట్ర కార్యదర్శిగా శ్రీదేవి, కోశాధికారి రమేష్‌బాబు ప్రమాణ స్వీకారం చేశారు.

వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టాలి

- సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలి
- పార్టీ శ్రేణులకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారీ వర్షాలు పడతాయంటూ వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని, వరద ముంపు ప్రాంతాల్లో శాశ్వత చర్యలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కోరింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం పూర్తిగా స్తంభించిందని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయని పేర్కొన్నారు. అనేక బస్తీలు మునిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పలు కాలనీల్లోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. విద్యార్థుల హాస్టళ్లకు నీరు చేరడంతో ఖాళీ చేయించాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. చాలా ప్రాంతాల్లో మోకాలిలోతు నీరు నిలిచిపోయి ట్రాఫిక్ అస్తవ్యస్తమైందని పేర్కొన్నారు. చెరువులు, నాలాలు కబ్జాలకు గురికావడం, ప్రభుత్వానికి దీర్ఘకాలిక దృష్టి లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని విమర్శించారు. డ్రయినేజీ వ్యవస్థను వెంటనే మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా చూడాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోను, ఇతర జిల్లాల్లోను పార్టీ నాయకత్వం, శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండి, సహాయక కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనాలని ఆయన కోరారు.

విమోచన దినోత్సవం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే..

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని (సెప్టెంబర్ 17) గత సంవత్సరం మాదిరిగానే సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 'మేరీ మాటీ మేరా దేశ్ ' కార్యక్రమం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒవైసికి భయపడే సిఎం కెసిఆర్ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం తరుపున అధికారికంగా నిర్వహించడం లేదని చెప్పారు. ఎన్నికల్లో గెలవక ముందు అధికారికంగా నిర్వహిస్తామంటూ ఆయన చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని విమర్శించారు. నైజాం నియంతృత్వం నుంచి విమోచనం జరిగిన రోజు ఉత్సవాలు జరుపుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటే

- బిజెపి బహిష్కృత నేత యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తాను ఏ పార్టీలో చేరేది త్వరలోనే స్పష్టతనిస్తానని బిజెపి బహిష్కృత నేత యెన్నెం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనతో కాంగ్రెస్ పార్టీ చర్చలు జరుపుతున్నదని తెలిపారు. బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు ఒక్కటేననీ, బిజెపి,బిఆర్‌ఎస్‌ను ఓడించడం ఒక కల అని తెలిపారు. కేవలం కార్యకర్తలను మభ్యపెడుతూ బిజెపి కాలం గడుపుతున్నదని విమర్శించారు. ఇప్పటికైనా బిజెపి శ్రేణులు అబద్ధాల వెంట పరుగులు తీయడం మానుకోవాలని సూచించారు. మునుగోడులో గెలిచే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేత రాజీనామా చేయించి మోసం చేశారని విమర్శించారు. ఐదు సార్లు గెలిచిన వ్యక్తిని కింద కూర్చొబెట్టి వార్డు మెంబర్ కాని వ్యక్తి ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలో బిజెపిలో పాఠాలు నేర్పుతారని ఎద్దేవా చేశారు. ఈటల రాజేందర్ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సూచించారు. బిజెపి ఏనాడైనా పేదల అంశంపై పోరాడిందా? అని ప్రశ్నించారు. ఈటల రాజేందర్, వివేక్, రాజగోపాల్ రెడ్డి, రవీంద్రనాయక్ వంటి నేతలందరు బయటికి వస్తే ఒకే జెండా కింద పని చేద్దామని ఆయన ఆహ్వానించారు. తామంతా కాంగ్రెస్‌తో చర్చలు జరిపామని యెన్నెం తెలిపారు. కాంగ్రెస్‌కు మాటిచ్చి ఈటల, రాజగోపాల్ రెడ్డి, రవీంద్రనాయక్, వివేక్ మాట తప్పారని తెలిపారు.

నీటితోనే తెలంగాణ అభివృద్ధి

- ఐటి, ఇతర పరిశ్రమలు అందుకే వస్తున్నాయి
- రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి ప్రకాష్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

విస్తారంగా అందుబాటులోకి వచ్చిన జలవనరులతోనే రాష్ట్రానికి ఐటితోపాటు ఇతర పరిశ్రమలు తరలివస్తున్నాయని తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మెన్ వి ప్రకాష్ అన్నారు. నీటితోనే ఆర్థిక ప్రగతితోపాటు వ్యవసాయాభివృద్ధి కనిపిస్తోందని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆర్థిక కమిటీ ఆధ్వర్యంలో 'జలసంరక్షణ-పౌర సంఘాల పాత్ర' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి ఆ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గంగాధర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నీటికి, విద్యుత్‌కు ఎప్పుడూ కొరత ఉండేదన్నారు. కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల మూలంగా రాష్ట్రానికి ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఐటి, విద్యుత్, వ్యవసాయ సంబంధిత పరిశ్రమలు భారీగా వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి నీరు ప్రధానవనరుగా ఉందని చెప్పారు. ప్రతినీటిబొట్టు ఒడిసిపట్టాల్సిన అవసరం ఉందనీ, భూగర్భజలాలను పెంచుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో ఎలాంటి నీటి సమస్యలు రాకుండా ఉండాలంటే తప్పకుండా పొదుపు చేయాలని కోరారు. వాలంటీర్ల ద్వారా నీటిపొదుపు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తక్కువ నీటితో ఎక్కువ పంటలను సాగుచేసేలా సమాయత్తం కావాలని చెప్పారు. ఒక కిలో బియ్యం పండించాలంటే కనీసం ఐదు వేల లీటర్ల నుంచి ఏనిమిది వేల లీటర్ల వరకు నీరు అవసరమవుతుందని చెప్పారు. అలాగే మిల్లెట్లు పండించాలని కేవలం 500 లీటర్లు సరిపోతాయని వివరించారు. ఒకపూట వరికి బదులు మిల్లెట్లు అలవాటు చేసుకోవాలని చెప్పారు. దీంతో ఆరోగ్యంతోపాటు నీటి పొదుపు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎం ఒఎస్‌డి శ్రీధర్‌రావు దేశ్‌పాండే, రిటైర్డ్ ఇంజినీర్స్ ఫోరం కార్యదర్శి బి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, వాతావరణ వేత్త మధులిక చౌధరి, ఆర్థిక కమిటీ గౌరవ కార్యదర్శి జివి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేతను విస్మరిస్తున్న పాలకులు

- మోడీ వచ్చాక సంక్షేమ బోర్డు, పథకాల రద్దు
- 22న హైదరాబాద్‌లో అఖిల భారత చేనేత సదస్సు : చెరుపల్లి సీతారాములు
- ముగిసిన తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ
- రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా వనం శాంతికుమార్, గంజి మురళీధర్ ఎన్నిక

మహాసభలో మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరిస్తోంది.. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక చేనేత సంక్షేమ బోర్డును రద్దు చేయడమే కాకుండా సంక్షేమ పథకాలను రద్దు చేశారని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో జరిగిన ఆ సంఘం రాష్ట్ర రెండో మహాసభలో ఆయన మాట్లాడారు. చేనేత జీవన స్థితిగతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏంటనే విషయాలను చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత కార్మికులు కీలక పాత్ర పోషించారన్నారు. అనేక ఉద్యమాల ఫలితంగా కేంద్రంలో కొన్ని పథకాలను తెచ్చుకున్నామని, బడ్జెట్ రాబట్టుకోవడమూ జరిగిందని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చేనేత సహకార సంఘాలు ఉండేవని, కేంద్ర ప్రభుత్వం సహకార వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సహకార వ్యవస్థను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు జరపాలని, క్యాష్ క్రెడిట్ ఇవ్వాలని సహకార సంఘాల ద్వారా చేనేత మగ్గాలపై పని కల్పించి సరైన పద్ధతిలో కూలి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితబంధు లాగానే మగ్గం నేసే ప్రతి కుటుంబానికీ రూ. పది లక్షలు ఇస్తూ చేనేత బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మగ్గాలకు జియో ట్యాగ్ విషయంలో పునరాలోచన చేయాలని, మగ్గం నేసే వారిని రిజిస్టర్ చేసి చేనేత బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేనేతపై వేసిన జిఎస్‌టిని వెంటనే ఉపసంహరించుకొని సంక్షేమ బోర్డును, పథకాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 22న హైదరాబాద్‌లో నిర్వహించే అఖిల భారత చేనేత సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా గంజి మురళీధర్, గుర్రం నరసింహ, కందగట్ల గణేష్ వ్యవహరించారు. మహాసభ ప్రారంభానికి ముందు చెరుపల్లి సీతారాములు జెండా ఆవిష్కరణ చేశారు.

తీర్మానాల ఆమోదం.. నూతన కార్యవర్గం ఎన్నిక

చేనేతపై విధించిన జిఎస్‌టిని రద్దు చేయాలని, చేనేత పెట్టుబడి సాయం కోసం దళిత బంధు తరహాలో చేనేత బంధు ప్రకటించి పది లక్షలు ఇవ్వాలని మహాసభలో తీర్మానించారు. చేనేత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం విశాల ఐక్యవేదిక ఏర్పాటు చేసి పోరాటాలు నిర్వహించాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ

రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షులుగా వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శిగా గంజి మురళీధర్, కోశాధికారిగా గుండు వెంకట నర్సు, గౌరవ సలహాదారులుగా కూరపాటి రమేష్, బడుగు శంకరయ్య, ఉపాధ్యక్షులుగా గోశిక స్వామి, కూరపాటి రాములు, వనం ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా గుర్రం నరసింహ, చెన్న రాజేష్, జి భాస్కర్, మరో 13 మంది రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాసికంటి లక్ష్మీనరసయ్య, వర్కల చంద్రశేఖర్, చిలుకూరి లక్ష్మీనర్స్, కర్నాటి బిక్షం, నామని ప్రభాకర్, తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జానయ్యపై పిడి యాక్టు పెడితే అగ్నిగుండమే

- ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిసిఎంఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ వట్టె జానయ్యయాదవ్‌పై పిడియాక్టు పెడితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం ఆయన సూర్యాపేట గాంధీనగర్‌లోని జానయ్య నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. జానయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి వస్తుండగా పోలీసులు తమకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీనగర్‌లో పోలీసుల ఆంక్షల నడుమ సమావేశం నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గాంధీనగర్ కాశ్మీర్‌లో ఉందా..? అని ప్రశ్నించారు. జానయ్యపై కేసులు నమోదైనప్పటి నుంచి ఆయన ఇంటికి కరెంట్ బంద్ చేశారని చెప్పారు. ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన బిసి గర్జన కార్యక్రమానికి జానయ్య హాజరుకావడంతో మంత్రి జగదీశ్‌రెడ్డికి భయం మొదలైందన్నారు. అందుకే ఆయనపై ఒకేరోజు 70కి పైగా కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ జానయ్య తప్పు చేస్తే అందులో మంత్రి కూడా ముద్దాయేనని ఆరోపించారు. మంత్రిని ఎ-1గా చేర్చి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తాను 26 సంవత్సరాలు పోలీస్ శాఖలో పని చేశానని, ఎప్పుడు కూడా ఇలాంటి నిర్బంధపు ఆంక్షలు చూడలేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలను అణచి వేసేందుకు మంత్రి ప్రయత్నం చేస్తున్నారన్నారు.

బిఆర్‌ఎస్ పార్టీలోని డీసీఎంఎస్ నాయకుడు, అతని భార్య అజ్ఞాతంలోకి వెళ్లిపోతే సిఎం కెసిఆర్, డిజిపి, హోంశాఖ మంత్రి ఎక్కడున్నారు..? ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వట్టెను మంత్రి మనుషులు చంపాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎవరు అణచివేతకు గురైనా బిఎస్‌పి తరఫున తాము పోరాటం చేస్తామన్నారు. జానయ్యపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 30 వేల ఎకరాలు ఎస్‌సి, ఎస్‌టి, బిసిల

మీడియాతో మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

భూములు తీసుకొని రూ.వంద కోట్లకు అమ్ముకున్న కెసిఆర్‌పై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

దొడ్డి కొమురయ్య, బెల్లి లలితక్క, కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, చిట్యాల ఐలమ్మ, పండుగ సాయన్న, మారోజు వీరన్న, సర్వాయి పాపన్నలాంటి వీర యోధులు మన సామాజిక తరగతుల్లోనే జన్మించి దొరలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో బహుజనులు రాజ్యాధికారం కోసం తిరగబడాలన్నారు. తెలంగాణ బహుజన సమాజం అందరం కూడా వట్టె జానయ్య యాదవ్‌కు వెన్ను దన్నుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళా బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి

- రాజకీయ పార్టీలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించాలని బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 47 పార్టీలను కోరారు. అందుకోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయా పార్టీల నేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయా పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులకు ఆమె లేఖలు రాశారు. దేశానికి మహిళా బిల్లు చాలా కీలకమని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అమలు చారిత్రక అవసరమని తెలిపారు. దీంతో ప్రజాస్వామ్యం పరిపూర్ణమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన లేఖపై ఎన్ సీపీ, జేడీయూ, సమాజ్ వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ స్పందించాయని కవిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా బిల్లుకు మద్ధతిస్తామంటూ ఆయా పార్టీల నేతలు హామీ ఇచ్చినట్టు వివరించారు.

కాంగ్రెస్ వినూత్న సర్వే

- బస్టాండ్లు, హోటళ్లు, రెవెన్యూ కేంద్రాలే అడ్డా
- రంగంలోకి మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక బృందాలు
- పారదర్శకత కోసం మండలస్థాయి నేతల ఎంపిక

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్నికల వేళ వివిధ పార్టీలు తమ బృందాలను కిందిస్థాయికి దింపి ఓటర్ల నాటిని పట్టుకునేందుకు ప్రయత్నించడం పరిపాటి. సర్వేల ఆధారంగానే టికెట్లు కేటాయింపులూ జరుగుతాయి. కానీ ఓటర్ల ఆలోచన విధానంలో వస్తున్న మార్పులను పసిగట్టడంలో సర్వేలు విఫలమవుతున్నాయి. పైకి చెబుతున్నది ఒకటి, వారు ఆచరిస్తున్నది మరొకటి. మొత్తంగా రాజకీయ సర్వేల్లో ఓటరు నాడి అంతకు చిక్కకపోవడంతో రాజకీయ పార్టీల అంచనాలు తప్పి బొక్కబోర్లా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నది. ప్రజలతో మమేకమై ఓటర్ల నాడి పట్టుకునేందుకు వంద మెట్లు దిగుతున్నది. సర్వేల పేరుతో ఏసీ రూముల్లో ఉండి కాలం వృధా చేయకుండా ఓ వినూత్న సర్వేకు ఆ పార్టీ శ్రీకారం చుట్టినట్టు విశ్వసనీయ సమాచారం. అందుకు ఓటర్ టు ఓటర్ కాకుండా బస్టాండ్లు, ఫంక్షన్లు, హోటళ్లు, రెవెన్యూ కార్యాయాలను తన అడ్డాలుగా ఎంచుకున్నది. చివరకు బార్లు, రెస్టారెంట్లను కూడా వదిలిపెట్టడం లేదు. ఎక్కడ ఓ గుంపు కనిపించినా ఆ గుంపులో జొరపడి రాజకీయాలపై చర్చిస్తున్నట్టు తెలిసింది. ముఖ్యంగా ప్రభుత్వాల నుంచి ప్రజలు ఏం కోరుకుంటున్నారు? బిఆర్‌ఎస్ పాలనలో కొనసాగుతున్న వైఫల్యాలు, వాటి నుంచి గట్టెక్కిందుకు రానున్న ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? ఏయే అంశాల్లో బిఆర్‌ఎస్‌పై వ్యతిరేకత ఉన్నదో తెలుసుకునేందుకు సర్వే బృందాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలుస్తోంది. అందుకు పెద్ద పెద్ద నాయకులతో సర్వే చేయించకుండా మండల స్థాయి నాయకులను ఎంచుకున్నది. మూడు రాష్ట్రాల మండలస్థాయి నాయకులను ఎఐసిసి ఎంపిక చేసి తెలంగాణకు పంపినట్టు సమాచారం. ఉమ్మడి జిల్లాల వారీగా ఆయా టీమ్ లీడర్లు పంచుకుని సర్వేలు చేస్తున్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలను కాంగ్రెస్ అధిష్టానం మహారాష్ట్ర బృందానికి అప్పజెప్పింది. మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్ బాధ్యతలను కర్ణాటక టీమ్ తీసుకుంది. ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల బాధ్యతలు కేరళ బృందం తీసుకుంది. ఆ బృందాలకు తెలుగు అనువాదాలకు జత చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ విషయాన్ని ఎఐసిసి అత్యంత రహస్యంగా ఉంచింది. సర్వేల నివేదికలను ఎప్పటికప్పుడు అధిష్టానానికి నేరుగా పంపేందుకు ఏర్పాట్లు చేశారు. వాటి ఆధారంగా రాష్ట్ర కాంగ్రెస్‌కు అధిష్టానం మార్గనిర్దేశం చేస్తున్నది. ఈ నేపథ్యంలోనే ఎప్పటికప్పుడు రాష్ట్ర నాయకులు ఫీడ్ బ్యాక్ తీసుకుంటూనే, క్షేత్రస్థాయి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

- గురుపూజోత్సవంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- 142 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దామని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆకాంక్ష ప్రకారం తెలంగాణ బిడ్డలు ప్రపంచంతో పోటీపడేలా తీర్చిదిద్దాలని కోరారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ ఏడాదీ సిఎం కెసిఆర్ గైర్హాజరయ్యారు. 142 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి అవార్డులను ప్రదానం చేశారు. అంతకు ముందు ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలవేసి మంత్రి నివాళులర్పించారు. అనంతరం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యారంగ కుటుంబం చాలా పెద్దదనీ, కేజీ టూ పీజీ వరకు 30 లక్షల మంది విద్యార్థులతోపాటు 1.50 లక్షల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది పనిచేస్తున్నారని వివరించారు. భగవంతుడు లేడనే నాస్తికులుంటారు కానీ గురువుల్లేరనే వారు ఉండబోరని చెప్పారు. నాస్తికులకూ గురువులుంటారని అన్నారు. అత్యంత గౌరవప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి అని వివరించారు. ఉపాధ్యాయులు కారణజన్ములనీ, సమాజ నిర్మాతలని చెప్పారు. సిఎం కెసిఆర్ మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి మౌలిక వసతుల కల్పనకు రూ.7,289 కోట్లు ఖర్చు చేస్తున్నారని వివరించారు. 2017లో 8,792 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం డిఎస్‌సి ద్వారా 5,089 పోస్టులను భర్తీచేస్తామని చెప్పారు. గురుకులాల్లో గతంలో 11 వేల పోస్టులను భర్తీ చేశామని వివరించారు. ప్రస్తుతం 12 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతున్నదని అన్నారు. ఇక టిఎస్‌పిఎస్‌సి ద్వారా మూడు వేల అధ్యాపక పోస్టుల భర్తీ చేస్తున్నామని చెప్పారు. మరో 3,896 మంది కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించామని గుర్తు చేశారు.

ఉత్తమ పౌరులుగా తయారు చేసేది ఉపాధ్యాయులే : మహమూద్ అలీ

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేసేది ఉపాధ్యాయులేనని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. రాయిని శిల్పి శిల్పంగా ఎలా తయారు చేస్తారో సామాన్యమైన విద్యార్థులను ఉపాధ్యాయులూ అదే తరహాలో తీర్చిదిద్దుతారని చెప్పారు. విద్యారంగానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. తెలంగాణ వచ్చాక విద్యాభివృద్ధి కొనసాగుతోందని వివరించారు. బడుల్లో సౌకర్యాల మెరుగు కోసం మన ఊరు- మనబడి కార్యక్రమమే అందుకు నిదర్శనమని చెప్పారు. అయితే రంజాన్, క్రిస్మస్. దీపావళి పండుగలను కొంత మందే జరుపుకుంటారనీ, అన్ని మతాలు, వర్గాల వారు జరుపుకునే పండుగ గురుపూజోత్సవమని అన్నారు. సమాజంలో పోలీసులు, డాక్టర్లు, ఇంజినీర్లు ఎవరు తయారు కావాలన్నా ఉపాధ్యాయులతోనే సాధ్యమని చెప్పారు. ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉంటే సమాజం బాగుపడుతుందన్నారు.

ఎస్‌జిటి పోస్టులకు డిఎడ్ అభ్యర్థులే అర్హులు

- ఆన్‌లైన్‌లోనే డిఎస్‌సి రాతపరీక్షలు
- విద్యాశాఖ నిర్ణయం
- నేడో, రేపో మార్గదర్శకాలు విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి) పోస్టులకు డిఎడ్ అభ్యర్థులే అర్హులని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రతిపాదనలను రూపొందించి ప్రభుత్వ ఆమోదానికి పంపించింది. ఏయే పోస్టులకు ఎవరు అర్హులు, స్థానికత వంటి అంశాలకు సంబంధించి విధివిధానాలతో కూడిన మార్గదర్శకాలు బుధవారం లేదా గురువారం విడుదలయ్యే అవకాశముంది. అయితే ఎస్‌జిటి పోస్టులకు డిఎడ్ అభ్యర్థులే అర్హులంటూ ఇటీవల రాజస్థాన్ కేసులో సుప్రీం కోర్టు కీలకమైన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అందుకు సంబంధించిన సమాచారాన్ని జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సిటిఇ) కూడా వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. దాని ప్రకారం ఎస్జీటీ పోస్టులకు డీఎడ్ అభ్యర్థులే అర్హులు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఎస్‌జిటి పోస్టులకు డిఎడ్ అభ్యర్థులకే అవకాశం కల్పించాలని విద్యాశాఖ నిర్ణయించింది. 5,089 ఉపాధ్యాయ, 1,523 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు కలిపి మొత్తం 6,612 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వాటి భర్తీ కోసం డిఎస్‌సి నోటిఫికేషన్‌ను ఈనెల రెండో వారంలో విడుదల చేయాలని విద్యాశాఖ భావిస్తున్నది. డిఎస్‌సి రాతపరీక్షలను ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. అయితే అభ్యర్థులకు ఎక్కువ సమయం కేటాయించకుండా నోటిఫికేషన్ విడుదలైన 45 రోజుల్లోనే రాతపరీక్షలు నిర్వహించే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. టిఎస్‌పిఎస్‌సి టిఆర్‌టి నిర్వహణకు సంబంధించి 2017 అక్టోబర్ పదిన నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే 2018, ఫిబ్రవరిలో రాతపరీక్షలను నిర్వహించింది. అంటే నాలుగు నెలలపాటు సమయం తీసుకుంది. దీనికి కారణం టిఎస్‌పిఎస్‌కి ప్రత్యేకంగా జిల్లాల వారీగా అధికారులు, సిబ్బంది లేకపోవడమే. విద్యాశాఖకు అదనపు సంచాలకులు, సంయుక్త సంచాలకులు, ఆర్‌జెడిలు, డిఇఒలు, ఎంఇఒలున్నారు. విద్యాశాఖ తీసుకునే ఏ నిర్ణయమైనా వెంటనే అమలు చేసేందుకు అవకాశముంది. అందుకే డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చాక వీలైనంత తొందరగానే రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.